తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
24 ఆగస్టు 2025
పేజీలు : 08

# హాస్టల్ స్టూడెంట్స్‌పై విషప్రయోగం

- భూపాలపల్లిలో దారుణం
- ఉపాధ్యాయుల మధ్య ఘర్షణే కారణం
- ఆసుపత్రి పాలైన 11 మంది స్టూడెంట్స్
- పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది.. ఉపాధ్యాయుల మధ్య జరుగుతున్న వార్ హాస్టల్ పిల్లల ప్రాణాల మీదికి తీసుకొచ్చింది.. ఓ ఉపాధ్యాయుడు పురుగుల మందు తాగునీటి ట్యాంకులో కలపడంతో ఆ నీటిని తాగిన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన అత్యంత దారుణమైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. భూపాలపల్లి అర్బన్ బాలుర హాస్టల్ లో జరిగిన ఈ సంఘటన తెలుసుకొని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే లు శనివారం హుటాహుటిన స్థానిక వంద పడకల ఆసుపత్రిని, రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు.. పోలీసులు విచారణ చేపట్టారు..

వార్త మెయిన్ 12లో



## హాస్టల్ ఘటనలపై కొరడా

- బాధ్యులపై వేటు.. విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో తాగునీటి ట్యాంకులో పురుగుల మందు కలపడం, మొగుళ్లపల్లి కెజిబివి పాఠశాలలో ఆహారం కలుషిత ఘటనలకు కారకులైన సిబ్బందిని విధుల నుండి టెర్మినేట్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చేసిన సంబంధిత సిబ్బందిపై తక్షణ చర్యలు చేపట్టారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక వంట మనిషిని బాధ్యతారాహిత్యం కారణంగా తొలగించారు. అలాగే మొగుళ్లపల్లి కెజిబివి పాఠశాలలో ఆహారం కలుషిత సంఘటనపై ఇప్పటికే మిగతా 2లో..



## ప్రతీ ఒక్కరు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ ప్రతినిధి,ఆగస్టు 23(జనంసాక్షి): గ్రామీణా ప్రాంతాల యువత కు, మహిళ లకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో శనివారం ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిధి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామోత్సవం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తి ని నింపేందుకు అలాగే యువత, మహిళల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి, వారి జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి మంచి ప్రయత్నమన్నారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి.. ఆ తర్వాత జాతీయస్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ పోటీలలో గ్రామీణ ప్రాంతాల నుండి 41 వాలీబాల్ జట్లు,20 త్రో బాల్ జట్లు, సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి బి వెంకట రెడ్డి, ఇంటర్నేషనల్ పారా త్రోబాల్ ప్లేయర్ కృష్ణవేణి, ఈషా ఫౌండేషన్ నుండి స్వామి పులక వ్యాయామ ఉపాధ్యాయులు, ఈశా ఫౌండేషన్ నుండి వాలెంటర్స్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

- పండుగలను భక్తి భావంతో నిర్వహించుకోవాలి..
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు, సమన్వయ సమావేశం..



వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 23, (జనంసాక్షి): ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించ కూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ –ఉన్ –నబి ఒకెరోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, బారీకేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూగత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఏర్పాట్లు పకడ్బందీగా మిగతా 2లో..

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

నిర్వహించాలని పేర్కొన్నారు. కోట చెరువు లో వినాయక నిమజ్జనాన్ని నిషేధించినందున చిన్న వడ్డపల్లి చెరువులో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున క్రేన్ల సంఖ్యను పెంచి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మత్స శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.గణేష్ ఉత్సవ కమిటీ నిబంధనలను పాటిస్తూ ప్రణాళిక ప్రకారం మండలుళ్ల సామరస్యంగా గణేష్ నిమజ్జనం జరిగేలా సహకరించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులనే పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా సూచించారు.డీజే వాడకుండా శబ్ద కాలుష్యాన్ని తగ్గించి గణేష్ యాత్రను సాంస్కృతి సంప్రదాయాలతో సాగసంపాలని సూచించారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ప్రసాదానికి ప్లాస్టిక్ కవర్లకు బదులు పేపర్ ప్లేట్స్ ని ఉపయోగించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద మరియు నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దురదృష్టకర సంఘటన ల జరగకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌లి మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లావ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రెన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ ఘటనలపై కొరడా

నలుగురు వంట మనుషులను తొలగించగా, రెండు రోజుల క్రితం ఆహారం కలుషితమైందన్న అంశంపై తాజాగా ఎస్వో శైలజను, పిఈటీ శ్రావణిపై కూడా వేటు వేసి చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయమై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహారం, తాగునీరు నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఆగస్టు 21, 22 తేదీల్లో భూపాలపల్లి జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆహారం కారణంగా ఫుడ్ పాయిజన్‌కు గురై ఆసుపత్రిలో చేరడం, అలాగే ఆహారంలో పురుగులు రావడం వంటి ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో సంబంధిత బాధ్యుల నిర్లక్ష్యం బయటపడిందని ఆయన తెలిపారు. మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల పాఠశాలలో విధుల్లో నిర్లక్ష్యం చేయడం, అధికారుల సూచనలను పట్టించుకోకపోవడం కారణంగా పీఈటీ యు. శ్రావణిని విధుల నుండి తొలగించారు. అదే పాఠశాలలో పర్యవేక్షణలో విఫలమైనందుకు ప్రత్యేక అధికారి బి. శైలజను కూడా విధుల నుండి తొలగించారు. ఆమె స్థానంలో సీఎర్టీ ఫిజిక్స్ ఎ. ప్రియాంకను తాత్కాలిక ఇన్‌చార్జ్ ఎస్ఓ గా నియమించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల మందు కలిపిన కలుషిత నీరు ఇచ్చిన ఘటనతో పాటు విద్యార్థులను భయపెట్టడం, శారీరక దాడి చేయడం వంటి తీవ్రమైన ఆరోపణలున్న నేపథ్యంలో సీఆర్టీలు హెచ్. సూర్యకిరణ్, బి. వేణు, పి. రాజేందర్, అసిస్టెంట్ కుక్ సిహెచ్. రాజేశ్వరి లను విధుల నుండి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం ఉండదని, భవిష్యత్తులో కూడా ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పాముకాటుతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం

**పెంచికల్‌పేట్ (జనంసాక్షి) :** మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థి కొడప నవదీప్ పాము కాటుతో గురువారం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్ఐ అనిల్ కుమార్, వారి కుటుంబానికి 5000,వేల రూపాయలను అందజేశారు. ఎస్ఐకి బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, శ్రీకాంత్, సురేష్, సమ్మక్క పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించాలి

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి

**గణపురం, ఆగస్టు 23(జనం సాక్షి ):** గణపురం మండలంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ఘనపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి శనివారంఅన్నారు. రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచల రవీందర్, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ, వాజిద్ పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లాశాఖ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు



**మంగపేట ఆగస్ట్ 23(జనంసాక్షి) :** గత వేసవికాలం పంటలలో అకాలవర్షం, వడగళ్ల వానలతో పూర్తిగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించాల్సిన నష్టపరిహారాన్ని ఇవ్వకుండా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. అనంతరం మండలంలోని మల్లూరు గ్రామంలో ఏటూరు నాగారం, బూర్గంపహాడ్ జాతీయ రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్యాయం చేస్తుందని రైతుల మీద కక్షపూరితంగా వ్యవహరించడం సరైనది అని వారు మండిపడ్డారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, భూక్యా జంపన్న, యడ్లపల్లి నర్సింహారావు, చిట్టీమల్ల సమ్మయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశ నాగ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలను అస్థిరపరచడమే రాజ్యాంగ 130 వ సవరణ బిల్లు

- సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జి.నాగయ్య




**తొర్రూరు , ఆగస్టు 23 ( జనం సాక్షి ) :** ప్రజా ప్రయోజనాల సంక్షేమం-సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లు-2025 (130 వ సవరణ బిల్లు) ను ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ను తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తొర్రూరు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో 2 రోజుల పాటు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప,అవినీతి ని అంతమొందించడానికి కాదని ఘాటుగా విమర్శించారు.ప్రతిపక్షా నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న ఈ ప్రతీకార రాజకీయ శకంలో ఈ బిల్లు కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి, ప్రజాస్వామ్య ప్రమాణాలు పడిపోవడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, ధరావత్ యాకయ్య, గుద్దేటి సాయి మల్లు, దొనకా దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, జితేందర్ రెడ్డి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, దొమ్మటి సోమయ్య, శైలజ, శంకర్, తిమిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు..
- కేసులపై పోలీసు అధికారులకు సూచనలు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులతో శనివారం జడ్జి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను, రాజీ పడే అవకాశం ఉన్న ఇతర కేసులు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకుని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, ఏఎస్పి ఏ. నరేష్ కుమార్, కాటారం డిఎస్పి. సూర్యనారాయణ, సిఐ లు, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు




**తొర్రూరు , ఆగస్టు 23 (జనం సాక్షి )** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటుఅని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి సిపిఐ మండల సమితి ఆధ్వర్య ంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలోపోరాడినారని వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ములుగు ను క్షయ రహిత జిల్లాగా ముందు వరసలో నిలపాలి

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 23(జనంసాక్షి).** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో టిబి ముక్తుభారత్ 100 రోజుల కార్యక్రమం మీద సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసికట్టుగా సమిష్టి కృషితో పనిచేసి ములుగు జిల్లాను, క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్ది ములుగును ముందు వరుసలో నిలుపాలని ఆదేశించారు. క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించే



ఉద్యోగస్తులను ఉపేక్షించేది లేదని వారిపై శాఖపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. టీబి నియంత్రణ కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో కలిసి, నిర్దిష్టమైన ప్రణాళికలను ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకుని 100% లక్ష్య సాధన దిశగా పనిచేయాలని తెలిపారు. క్షయ వ్యాధి గాలి ద్వారా ఇతరులకు తొందరగా వ్యాప్తి చెందుతుందని, అందుకే క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు, మధుమేహం వ్యాధిగ్రస్తులు, హెచ్ఐవి వ్యాధిన పడిన వారు, మద్యం సేవించేవారు, పొగ తాగేవారు, తీవ్ర పోషకాహార లోపం ఉన్నవారు మరియు క్యాన్సర్ ఉన్న వాళ్లకు టీబి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరికి టీబీ పరీక్షలు చేయాలని తెలిపారు. టిబి రోగగ్రస్తులలో లక్షణాలు బయట కనిపించేవారి కి తెమడ పరీక్షలు మరియు టీబి ఉన్నప్పటికీని బయట లక్షణాలు బహిర్గతంగా ఆగుపించకపోవడం వారికి ఎక్రే పరీక్షలు చేయించాలని, అప్పుడే క్షయ వ్యాధి నిర్ధారణ అవుతుందని వివరించారు. అనంతరం డబ్బుహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ, టీబీ నోటిఫికేషన్ పెంచాలని, టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ్ పోర్టల్ నమోదు చేయాలని, టీబీ ముక్తుభారత్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని సిబ్బందిని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ఏసిఎఫ్ క్యాంపులను నిర్వహించేందుకు పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనుమానితుల తెమడ పరీక్షలను చేయాలని సిబ్బందిని జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్ కోరారు. అనంతరం" టిబి కి నో ఎంట్రీ, టీబీ అంతం మన పంతం " అనే పోస్టర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా టిబి నియంత్రణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్ కుమార్, డబ్బుహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, డెమో సంపత్, డిపి హెచ్ఎం శకుంతల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సూపర్వైజర్స్ సురేష్ బాబు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ డీడియం ప్రవీణ్ డిఇఓ నిఖిల్ యాదవ్, టీబి నియంత్రణ కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ లు, ఎస్టీఎస్ లు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్లను వెంటనే మరమత్తు చేపట్టాలి. సిపిఎం



**బచ్చన్నపేట జూలై 23 ( జనం సాక్షి):** మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇమ్మడి అంకారెడ్డి కిరాణం షాప్ నుండి వయా బస్టాండు పాల సెంటర్ వరకు వర్షానికి రోడ్డు గుంతలమయం అయిందని ఆ బురద గుంతలలో ద్విచక్ర వాహనాలు గాని జనగామ నుండి వచ్చే ఆర్టీసీ బస్సు కు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిన ఉందని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు బలరాములు అన్నారు. శనివారం కేసిరెడ్డిపల్లి గ్రామంలో రోడ్లు అధ్వానంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో గాని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోడ్లమీద బురద ఏర్పడడం వల్ల క్రిమి కీటకాలు దోమలు వలన ప్రజలురోగాల బారిన పడుకున్నారని అన్నారు.వెంటనే కేశిరెడ్డి పల్లె గ్రామంలోని జనగామ నుండి కేసిరెడ్డిపల్లి మీదుగా బోనకొల్లురు మీదుగా వెళ్లే రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి.ఇమ్మడి బుచ్చిరెడ్డి. జైపాల్ రెడ్డి నర్రా రాజిరెడ్డి.ఉమ్మడి గాల్ రెడ్డి.గూడెం లక్ష్మణ్.వేదపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు



**బచ్చన్నపేట ఆగస్టు 23. ( జనం సాక్షి):** తెలంగాణా ఆగస్ట్ 23,2014 న 28 జి ఓ చీకటి జిఓ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేయటము అన్యాయం అందుకు నిరసనగా శనివారం పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించి నల్ల బ్యాడ్జి ల ద్వారా ఉపాధ్యులందరూ నిరసన తెలుపాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర శాఖా పిలుపుమేరకు బచ్చన్నపేట మండల కేంద్రం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజు. జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతి రెడ్డి. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్రము ఏర్పడడము ద్వారా ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలు నెరవేరుతాయని ఎంతో ఆశతో ఎదురు చూశారు కానీ ఆనాటి ప్రభుత్వము చీకటి జి ఓ 28 ద్వారా ఉపాధ్యాయుల ఆశల పై నీళ్లు చల్లింది అలాగే నేటి ప్రభుత్వం అధికారము లోకి రాగానే 100 రోజులలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించారు ఇప్పటి రెండు సంవత్సరాలు కావస్తున్నా రద్దు చేయక పోవటముతో నేడు నిరసన తెలపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ జి ఓ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండు చేశారు

# తొర్రూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

## మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



**తొర్రూరు , ఆగస్టు 23 ( జనం సాక్షి )** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మెప్మా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు మొత్తం పది స్టాల్స్ లో పది రకాల ఫుడ్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు ఈ యొక్క స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు ఈ సందర్భంగా సుమారు 7500 రూపాయలు విక్రయాలు జరిగాయని అన్నారు. సుమారు 250 మంది మహిళా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారిలో మేనేజర్ కట్టస్వామి. వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న కేబుల్ వైర్లను తొలగించాలి

## ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 23 ( జనం సాక్షి )** :విద్యుత్ పోల్లపై వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ వైర్లను తొలగించి వాటిని క్రమ పద్ధతిలో అమర్చుకుని విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్ అన్నారు .డిఈఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ వైరాంబాబు ఆదేశాలతో శనివారం ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ఘనపూర్ టౌన్, మేన్ రోడ్,ఎస్సీ కాలనీ సమీపంలో విద్యుత్ స్థంబాలపై వేలా డుతున్న



ఇంటర్నెట్, కేబుల్ వైర్లను తొలగించాలని కేబుల్ ఆపరేటర్లకు సమాచారం ఇవ్వడం జరిగింది. కేబుల్ ఆపరేటర్లు తక్షణమేస్పందించి సహకరించారు. ఈ సందర్భంగా ఏఈ శంకర్ మాట్లాడుతూ ఇంటర్నెట్, కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ స్థంబాలపై అమర్చి వదు లుగా ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించి విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని సిబ్బంది సహాయం తో క్రమ పద్ధతిలో అమర్చుకుని ప్రమాదాలు జరగకుం డా ఉండేందుకు సహకరించాలని అన్నారు. వెంటనే స్పందించిన ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్లు వదులుగా వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న కొన్ని కేబుల్ వైర్లను సరిచేసి రేపటి నుండి యుద్ధప్రాతిపదికన ప్రమాదకరం గా ఉన్న అన్ని కేబుల్ వైర్లను సరిచేసి విద్యుత్ అధికా రులకు నివేదిస్తామన్నారు. ప్రమాదాలు జరగకుండా ఇకనుండి విద్యుత్ సిబ్బందితో కలిసి ప్రమాదాలు జరగకుండా సహకరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్,లైన్ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి యాద గిరి,లైన్మెన్ అన్వర్ పాషా,అసిస్టెంట్ లైన్మెన్ ఎకేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట ఆగస్టు 23 జనం సాక్షిహాజీపూర్** మండలం దొనబండ శివారులోని ఘటనలో ఆవునూరి లింగయ్య(55) అనే వాచ్మెన్ అక్కడికక్కడే మృతి చెందాడు .సంఘటనా, స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. లక్సెట్టిపేట మండలం గుల్లకోటకు చెందిన ఆవునూరి లింగయ్య దొనబండలోని ఫంక్షన్ హాల్లో గత పదేళ్లుగా వాచ్మెన్ గా పని చేస్తున్నాడు. ఫంక్షన్ హాల్లో వివిధ పనుల నిమిత్తం శనివారం ఇనుప స్టాండ్ను ఫంక్షన్ హాల్ను ఆనుకుని ఉన్న పెంట్రోల్ పంప్ నుంచి తీసుకు వెళ్తున్నారు. ఇనుప స్టాండ్ను లింగయ్యతో పాటు పెట్రోల్ పంప్లో పని చేస్తున్న బుర్ర వెంకటేశ్ గౌడ్ కూడా సహాయంగా స్టాండ్ను తీసుకుని వెళ్తుండగా పైనున్న 11 కేవీ విద్యుత్ తీగలు స్టాండ్కు తగలడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురైయ్యారు . దీంతో ఆవునూరి లింగయ్య అక్కడికక్కడే మృతి చెందగా రామగుండంకు చెందిన వెంకటేశ్ గౌడ్ కు స్వల్ప గాయాలు కాగా మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లింగయ్య మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకోవడంతో లింగయ్య మృత దేహం చూసి విలపించిన తీరు ప్రతీ ఒక్కరినీ కంటతడి పెట్టించింది. కాగా సమాచారం అందుకున్న మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ , లక్సెట్టిపేట ఎస్సై సురేశ్, నస్పూర్ ఎస్సైలు ఉపేందర్ రావు, జితేందర్ లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుడికి భార్య రాజవ్వ, కుమారుడు జయరాజ్, కుమార్తె వసంత ఉండగా అందరికీ వివాహాలు అయ్యాయి. కుమారుడు జయరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వరూప్ రాజ్ తెలిపారు.

# కెసిఆర్, ఎర్రబెల్లి హాయాంలోనే నిర్మాణాలు



**పాలకుర్తి, ఆగస్టు 23(జనం సాక్షి)** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కోట్ల నిధులు తీసుకువచ్చి. అభివృద్ధి పనులు చేపడితే తాము నిధులు తెచ్చి నిర్మాణాలు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చెప్పుకోవడం ఏమిటని టీఆర్ఎస్ మండల నాయకులు ప్రశ్నించారు. శనివారంమండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పసునూరి నవీన్, మాచెర్ల ఎల్లయ్య, జిల్లా నాయకుడు జరుపుల బాలూనాయక్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోట్లు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తమ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేశామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. పనుల జాతర పేరుతో ప్రారంభించిన పనులన్నీ దయాకర్ రావు హాయాంలోనే పూర్తి చేసి ప్రారం బించినట్లు తెలిపారు. మరోసారి భవనాలకు రంగులు వేసి ప్రారంభించారని అన్నారు. బీఆర్ఎస్ హాయాంలో నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన రూ.50 కోట్లు ఆ నిధులను మంత్రి సీతక్క ములుగు నియోజకవర్గానికి తరలిస్తే, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రేక్షక పాత్ర మోపిస్తున్నారని. విమర్శించారు. ఈ సమావేశంలో పాము శ్రీనివాస్, కత్తి సైదులు, కటారి పాపారావు, కత్తి సైదులు, దొంతమల గణేష్, గాదపాక శ్రీను, రాజేంద్ర చారి, రాజ్యు మహమ్మద్, గ్యార ఉపేందర్, వెంకట్, సురేష్ నాయక్, కోల నారాయణ, తదితరులు ఉన్నారు.

# న్యాయం కోసం వివాహిత మహిళ పోరాటం

**చెన్నారావుపేట, ఆగస్టు 23 (జనం సాక్షి):** న్యాయం కోసం వివాహిత మహిళ పోరాటం చేస్తున్న సంఘటన మండలంలోని గురిజాల గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామానికి చెందిన ఈశ్వరి యుగంధర్ రెడ్డి దంపతుల కూతురు రజితను గురిజాల గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి కుమారుడు రవికుమార్ కు సుమారు రూ.50 లక్షల వరకట్నం ఇచ్చి వివాహం జరిపించారు. వీరి దాంపత్యానికి రెండున్నర సంవత్సరాల పాప ఉంది. గత కొద్ది రోజులుగా వీరికి గొడవలు జరుగుతుండడంతో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు నిర్వహించి రజిత రవికుమార్ లు కలిసి ఉండాలని పెద్దమనుషులు పంచాయతీ నిర్వహించి పంపించారు. మళ్లీ గత కొద్దిరోజులుగా తన భర్త రవికుమార్ తన తోటి సోదరి చెప్పే మాయ మాటలు విని తనతో సక్రమంగా ఉండడం లేదని వాపోయింది.తన తండ్రి కట్నం కింద ఇచ్చిన రూ. 50 లక్షలతో తన పేరు మీద ఇల్లు కొనుగోలు చేయాలని అడగడంతో రవికుమార్ తల్లిదండ్రులు తన అత్త పేరు మీద ఇల్లును కొనుగోలు



చేశారని తెలిపారు. తన కూతురు, తల్లితో కలిసి అత్తగారి ఇంటికి శుక్రవారం సాయంత్రం రాగా తన అత్తమామలు ఇంట్లో ఉండి కూడా తనను ఇంటిలోకి రానివ్వకుండా గేటు వేశారని శుక్రవారం రాత్రి నుండి శనివారం తెల్లవారుజామున వరకు తన పాపతో దోమలు కుడుతుంటే కూడా ఇక్కడే ఉండడం జరిగిందని తనకు న్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని

## వేధిస్తున్న అత్తింటివారు
## న్యాయం చేయాలని వేడుకోలు

ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించిన పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా గ్రామస్తులు, పోలీసులు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటుంది.

# మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ



**నడికూడ, ఆగస్టు 23 (జనం సాక్షి):**మండల కేంద్రంలో శనివారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని అన్ని 5 హై స్కూల్స్, 7అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 13 ప్రైమరీ స్కూల్స్ లలో పనిచేస్తున్న 41 మంది మధ్యాహ్న భోజన కార్మికులకు మండల కేంద్రంలో శనివారం రోజున చీరలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల అభివృద్ధి అధికారి విమల (%MPDO%) గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజన కార్మికులకు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చీరలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి జయ,ఉపాధ్యాయ బృందం మండలంలోని వివిధ గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ఉండాలి



**కాసిపేట ఆగస్టు 23( జనం సాక్షి )**మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉంటూ, ప్రజా సేవలో ఉండాలని మంచిర్యాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ వేముల కృష్ణ అన్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు పూర్తి ఆరోగ్యంతో నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఏమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రాజా రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది,ప్రజా సేవలో వేముల కృష్ణ మాట్లాడుతూ..రెండు దశాబ్దాల కాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్య కారకుడైన ప్రేమ్ సాగర్ రావు గారు ఎల్లవేళలా నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో పూర్తి ఆరోగ్యంతో ప్రజా సేవలో ముందుండి ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు సహాయసహకారాలు అందించాలని ఆ రాజరాజేశ్వరుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూజలు నిర్వహించడం జరిగినదని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్ష్ వర్ధన్, మాజీ ఎంపీటీసీ భీమ్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ భోగే శ్రావణ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కోడూరు విద్యాసాగర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చందే నవీన్, సీనియర్ నాయకులు కూకట్ల దేవేందర్, సజ్జనపు చారి, పంబాల తిరుపతి, గోపు శ్రీనివాస్,మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇనుముల రవి, రాజు, లక్ష్మణ్, సమ్మయ్య,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇండ్ల పట్టాలు ఇప్పించండి అని వినతి

**నస్పూర్ (జనంసాక్షి):**శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి స్థలాలలో ఇండ్లను నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ బి చంద్రయ్య కు బిఆర్ఎస్ నాయకులు శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న పట్టాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాలైన సాయిబాబా టెంపుల్ ఏరియా, కృష్ణమూర్తి నగర్ ,సుందరయ్య నగర్, కటిక దుకాణాల ఏరియా కృష్ణ కాలనీ, రాజీవ్ నగర్, లక్ష్మీ నగర్, హనుమాన్ నగర్ ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వలేదని వారికి కూడ పట్టాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జీ.ఓ ఎం.ఎస్ నెం.76 ప్రకారం సుమారుగా 3600 మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చారని, కానీ ఆ సమయంలో ఆన్ లైన్ పనిచేయక, ఆర్థిక ఇబ్బందుల వల్ల సుమారు 500 మంది డిడి కట్టకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ కాలేదని రిజిస్ట్రేషన్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య నాయకులు మల్లెత్తుల రాజేంద్రపాణి వంగ తిరుపతి హైమద్ పానుగంటి సత్తయ్య మెరుగు పవన్ ప్రభాకర్ బండారి తిరుపతి తదితరులు ఉన్నారు.



# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

## సీఐ జానకిరామ్ రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 23(జనంసాక్షి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పాలకుర్తి సీఐ జానకిరాంరెడ్డి సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో అన్ని కులాల మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సారి నిర్వహించినట్లుగానే ఈ సారి కూడా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. విగ్రహం ఎత్తు, విద్యుత్ సరఫరాకు అనుమతి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. నిమజ్జనం తేదితో పాటు వాహనం వివరాలు కూడా ఉండాలని సూచించారు. వాహనాలకు ఆటంకం కలుగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం తప్పకుండా క్యూలైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండపం దగ్గర విడీగా పాయింట్ బుక్ పెట్టాలని, కమిటి సభ్యులు రాత్రి పూట మండపం వద్దనే ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, మేకల లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, పాల్గొన్నారు.

# పోలాల అమావాస్య పండుగ సంబరాలు



**నెరడిగొండ ఆగస్టు23(జనంసాక్షి):** మండలంలోని వాగ్దరి వెంకటాపూర్ తోపాటు పలు గ్రామాల్లో పొలాల అమావాస్య పండుగను రైతులు అత్యంత భక్తి శ్రద్ధలతో శనివారం రోజున జరుపుకున్నారు. జిల్లాలో కొందరు శుక్రవారం మరికొన్ని ప్రాంతాల్లో శనివారం నాడు అమావాస్యని ఘనంగా జరుపుకున్నారు. రెండు రోజుల పాటు పొలాల అమావాస్య పండుగ వాతావరణం నెలకొంది. మన భారతీయ సంస్కృతి సంప్రదాయం ప్రకారం రైతులు ఎడ్లను భూమాతను పూజించి, రైతు సోదరులు పశువులకు, పొలాలకు, ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పే ఆచారం ఈ పొలాల పండుగలో అంతర్లీనంగా ఉంది. ఉదయం నుంచి రైతులు తమ ఎడ్లను స్నానం చేయించి వాటిని గజ్జెలు వివిధ వస్తువులు పూలతో అందంగా అలంకరించి వాటిని గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా బంగారంలా విరజిమ్మాలని, గృహాలు సుఖసమృద్ధులతో నిండాలని, ప్రకృతి కరుణతో ప్రతి రైతు ఆనందంగా వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు తీర్చుకున్నారు.

# సంచుల రాజకీయాలను తరిమి కొట్టాలి

## పోటి అభ్యర్థి :సత్యపాల్ రావు




**కాసిపేట ఆగస్టు 23 ( జనం సాక్షి )** సంచుల సుట్కేస్ రాజకీయాలు ఇక్కడ పనిచేయవని, మేనేజ్మెంట్ తో మాట్లాడి కార్మిక హక్కులపై అవగాహన కలిగి ఉన్న నాయకుడిని కార్మికులు ఎన్నుకోవాలని అభ్యర్థి సత్యపాల్ రావు అన్నారు. కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ అదాని ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం ఎన్నికల గేట్ మీటింగ్ ను నిర్వహించారు. గతంలో కూడా తమ నాన్న హయాంలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. కాంట్రాక్టు కార్మికుల కు సరైన బోనస్, వైద్యం అందించడం లేదని, తమ గుర్తింపు సంఘం గెలవగానే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంచుల వస్తాయి, తీసుకోండి, న్యాయం వైపు అండగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# జిల్లాలో ఎరువులకొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

## అప్ పార్టీ నేత హైదర్




**నిర్మల్ బ్యూరో, ఆగస్టు23,( జనంసాక్షి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు ఎరువుల కోసం గంటల తరబడి క్యూ కట్టాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమని ఆయన ధ్వజమెత్తారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించే తెలంగాణకు ఎరువుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని సయ్యద్ హైదర్ ప్రశ్నించారు. రాజకీయ విభేదాల కారణంగా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. రబీ సీజన్కు యూరియా అత్యవసరం అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అందినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పెద్దల అండతో కొంతమంది బడా వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సయ్యద్ హైదర్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని, లేకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాధిక్, వినోద్, హైమద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్లో చేరిక



**పరకాల, ఆగస్టు 23 (జనం సాక్షి):** పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బయ్య రాజేందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పరకాల మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూ దన్ రెడ్డి ఆధ్వర్యంలోపరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షం లో బిఆర్ఎస్ లో చేరారు. బయ్య రాజేందర్ కు మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా అంబర్ పాకెట్ల పట్టివేత



**కాటారం ఆగస్టు 23( జనం సాక్షి) :** కాటారం మండల పరిధిలోని పలుచోట్ల విశ్వసనీయా సమాచారంతో తనిఖీలు నిర్వహించగా నిషేధిత అంబార్ గుట్కాలు పట్టుబడ్డాయి. కాటారం మండల కేంద్రంలోని మూడు దుకాణాల్లో, దేవరంపల్లి లోని ఒక దుకాణంలో తనిఖీలు చేపట్టగా రూ. 3.02లక్షల విలువ చేసే అంబర్, గుట్కా ప్యాకెట్లు దొరికాయని పోలీసు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని విక్రయిస్తున్న బీరెల్లి రమేష్, చౌదరి జాంతారాం, అల్లాడి ప్రవీణ్, అనంతుల రాజసమ్మయ్యలపై కేసు నమోదు చేయడం జరి గింది. కాటారం సబ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, తెలిపారు.

# అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

## మండల విద్యాధికారి నర్సయ్య

**పాలకుర్తి, ఆగస్టు 23(జనంసాక్షి)** 15 ఏళ్ల పైబడిన వయసున్న నిరక్షరాస్యలందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో నిర్వహించిన నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైసెన్ అధికారి విజయకుమార్ రెడ్డి. రిసోర్సుర్సన్ శ్రీనివాస్, ఆర్. క్రాంతికుమార్, ఐకేపీ సిబ్బంది వెంకన్న, ఎలేందర్ తదితరులు ఉన్నారు.




# ఎర్ర సూర్యునికి నివాళులర్పించిన

## సిపిఐ నాయకులు



**బచ్చన్నపేట ఆగస్టు 23 ( జనం సాక్షి):** సిపిఐ అగ్ర నాయకుడు పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు సురవరం సుధాకర్ రెడ్డి పేద ప్రజల కోసం, కార్మికులు కర్షకుల కోసం నిరం తరం పోరాడిన మహానీయుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు అని సీపీఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి బంటు పాండు అన్నారు. శనివారం సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా బంటు పాండు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నల్గొండ ఎంపీగా కొనసాగారని, నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్యలను పార్లమెంట్లో గళం విప్పిన మహానీయుడు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడిన మహానీయుడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి దండుగుల ఐలయ్య. చేనేత కార్మిక సంఘం నాయకులు రాపెల్లి శాంతయ్య. పొన్నబోయిన వెంకట్ రెడ్డి. యాదగిరి నాయకులు అభి మానులు తదితరులు పాల్గొన్నారు

# శిక్షణ పొందిన న్యాయవాదులను

## అభినందించిన జడ్జి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నుండి మధ్యవర్తిత్వ శిక్షణ పొందిన తొమ్మిది మంది న్యాయవాదులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు అభినందించారు. శిక్షణ ముగించుకొని వచ్చిన న్యాయవాదులు మర్యాదపూర్వకంగా ప్రధాన న్యాయమూర్తిని శనివారం కలిశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కేసుల్లోని ఇరువర్గాలను సమన్వయ పరిచి కేసుల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్. దిలీప్ కుమార్ నాయక్, శిక్షణ పొందిన న్యాయవాదులు ఆనందరావు, కవిత, రాజ్ కుమార్, శివ కుమార్, రవీందర్, రమేష్, రవి కుమార్, సంధ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలను జరుపుకోవాలి



**కాసిపేట ఆగస్టు 23 ( జనం సాక్షి )** ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలను జరుపుకోవాలని, కాసిపేట ఎస్ ఐ ఆంజనేయులు అన్నారు. శనివారం కాసిపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ,గణేష్ మండపాల నిర్వాహి కులు మరియు ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ నిర్వహించారు.ఎస్ ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద అనుమానస్పదంగా వ్యక్తులు, మరియు,బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, కనిపించినట్లయితే తక్షణమే100 డయల్ గాని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మండపాల వద్ద మద్యం సేవించడం పేకాట ఆడడం గాని కించపరిచే ప్రసంగాలు చేయడం పూర్తిగా నిషేదం అని సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, శోభయాత్ర సందర్భంగా డీజే లను ఏర్పాటు చేయరాదని, గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటరీలు ఉండే విధంగా నిర్వాహకులు చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహికులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి కమిషనర్ కే విజయ్ కుమార్



**లక్షెట్టిపేట ఆగస్టు 23 జనం సాక్షి** లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ కే విజయ్ కుమార్ పట్టణంలోని పలు వార్డు లను సందర్శించడం జరిగినది. ఇందులో భాగంగా నాలుగ వ వార్డు తిలక్ నగర్ లోని జ్వరాలతో బాధ పడుతున్న ప్రజలతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసి, దోమల మందు బ్లీచింగ్ పిచికారి చేయాలని మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది నీ ఆదేశించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్ సానిటరీ ఇన్స్పెక్టర్ కందుల రాజేష్ , వార్డు అధికారి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్ణాతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు



**పాలకుర్తి, ఆగస్టు 23 (జనంసాక్షి)** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం పూర్ణా హుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి.ఈ సందర్భంగా స్వా మివారికి గవ్యాంతపూజలు విశే షాలంకరణ. శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు దంపతులు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరినాగరాజు,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రత్నగిరి లక్ష్మీ నరసింహ స్వామి జాతర

**భీమదేవరపల్లి:ఆగస్టు23( జనం సాక్షి)** హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామ శివారులో గుట్ట పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర కన్నుల పండువగా సాగింది.ప్రతి ఏట శ్రావణ మాసంలో చివరి శనివారం ఒకరోజు జాతర జరుగుతుంది. పచ్చని పంట పోలాల మధ్యన ఎతైన గుట్టపై వెలసిన నరసింహస్వామి దర్శనం కోసం



భక్తులు బారులు తీరారు.జాతరలో వంగర ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ప్రభుత్వ వైద్యాధికారి రూబీన రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. భక్తుల సౌఖ ర్యార్థం జాతర నిర్వాహకులు పూర్తి సదుపాయాలు కల్పించారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పర్యవేక్షణలో ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్, వంగర,ముల్కనూర్ ఎస్సై లు దివ్య, రాజు,పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.జాతరలో భక్తులకు పోలీసులు చేస్తున్న సేవల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యాంగా ఉండాలని ప్రత్యేక పూజలు




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 జనంసాక్షి** మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో నిమగ్న మవడానికి మంచిర్యాల వస్తున్న సందర్భంగా ఆ యన పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వాసవి మాత అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం శివాలయంలో అభిషేకం నిర్వహించి దేవుని ఆశీస్సులు ఎమ్మెల్యే పై ఎల్లవేళలా ఉండాలని కాంగ్రె స్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి లు మాట్లాడుతూ.... మంచిర్యాల ప్రజలు ఎన్నడూ చూడని విధంగా మంచిర్యాలకు తలమానికంగా సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం జరుగుతుందన్నారు.30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మంచిర్యాల నియోజకవర్గాన్ని కేవలం సంవత్సర కాలంలోనే రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచారన్నారు. విద్య వైద్య రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసారన్నారు. ముందుచూపు ఉన్న నాయకుడు ప్రేమ్ సాగర్ రావు సేవలు మంచిర్యాల అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి దోహద పడుతుందన్నారు. వారు వారి కుటుంబ సభ్యులు పూర్తి ఆయురారోగ్యలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మామిడిశెట్టి వసుందర , రామగిరి బానేష్ , వేములపల్లి సంజీవ్ , మాదంశెట్టి సత్యనారాయణ , జోగుల సదానందం , బొలిశెట్టి కిషన్ , మజీద్ , గాండ్ల సత్తమ్మ , చింతకింది మల్లయ్య, దోమల రమేష్, నాయకులు ఒడ్డె రాజమౌళి, పెంట రజిత, అర్కల హేమలత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వొన్నోజుల శ్రీనివాస్, సురం సతీష్, రామేష్ నాయక్, నాయకులు డొంతుల ముకేశ్, చిలువేరి శ్రీనివాస్, నాగేశ్వర్, పురేళ్ల పోచమల్లు, తూముల ప్రభాకర్, గట్టు స్వామి, బొల్లం భీమయ్య, రమణ రావు, సింగతి మురళి, రమణ రావు, షేర్ పవన్, అది సంజీవ్, కొత్తపల్లి రమేష్, పురేళ్ల రాజన్న, వంగల రమేష్, శ్రీరాముల తిరుపతి, కనక మల్లేష్, సోనూ, బేకరీ ప్రభాకర్, అనిల్ కుమార్, మహేష్, వెంకట్ సాయి, గాండ్ల అజయ్, అశోక్ తేజ, కండె కృష్ణ, ప్రేమ్, జక్కుల కుమార్, బద్రి ప్రకాష్, కృష్ణ, స్రవంతి, లలిత, స్వప్న రెడ్డి, అకుల స్వామి, లింగాల మల్లేష్, బెక్కం రాజా రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు%ా

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**పరకాల, ఆగస్టు 23 (జనం సాక్షి):**పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఈనెల 24 ఆదివారం రోజున ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ అజిత్ అహ్మద్ తెలిపారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిసు _న్నట్లు తెలిపారు. జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జరీ, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, యూరా లజీ, గుండె, కంటి, స్త్రీ వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఉచిత కంటి వైద్య పరీక్షలతో పాటు షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. మండల ంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ దొమ్మటి ప్రసన్న కుమార్ కోరారు.

## ఇసుక లారీలను రోడ్లమీద నిలుపవద్దు

### సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

**ఏటూరునాగారం,ఆగష్టు 23(జనంసాక్షి).**ములుగు జిల్లా వెంకటాపురం, మంగపేట, వాజేడు మండలాలలో నడుస్తున్న ఇసుక రీచ్ లో నడుస్తున్న లారీలకు ప్రత్యేక పార్కింగ్ లు ఏర్పాటు చేయాలని ఏటూరునాగారం అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ కి సిపిఎం పార్టీ ములుగు జిల్లా బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ, ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్ లు లారీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయింపు చేయాలి. లారీల పార్కింగ్ విషయమే ఎస్పీ ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలి. ఇసుక లోడింగ్ కు రోజువారి ఒక క్వారీకి 60 లారీలకు మాత్రమే డీడీలు అవకాశం కల్పించాలి విచ్చలవిడి పద్ధతిని అదుపు చేయాలి. ములుగు జిల్లాలో మంగపేట, ఏటూరునాగారం, వెంకటాపురం, వాజేడు మండలాలలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ ఇసుక ర్యాంపుల నిర్వహణ వలన రోడ్లు గుంతలమయం అవ్వడంతో పాటు రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయి రవాణా కు అనేక ఇబ్బందులు అవుతుంది. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్న, ఉద్యోగస్తులు ఆఫీసుకు వెళ్లాలన్న అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లు హాస్పిటల్స్ కి వెళ్లాలన్న లారీలు రోడ్లమీద నిలుపుదల చేయడంతో దారి లేక నానా అవస్థలు వాహనదారులు పడుతున్నారు. ఇసుక లోడింగ్ కు రోజువారి పరిమితి లేకపోవడంతో 100 లాది లారీలకు డీడీలు తీసుకొని రోడ్ల మీదికి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది. రోడ్డు మీద ఇరువైపుల లారీలు నిలుపుదల చేయడంతో ప్రజా రవాణాకి అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. ఇసుక కాంట్రాక్టర్లు లోడింగుకు వచ్చే లారీలకు పార్కింగ్ స్థలాలు కేటాయించక పోవటం వలన లారీలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లమీద అడ్డంగా నిలిపి వేస్తున్నారు. ఇసుక డంపింగ్ కూడా జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి పక్కనే ఉండటం వలన లారీలలో లోడింగ్ కూడా రోడ్డు మీదనే పెట్టి లోడ్ చేస్తున్నారు లారీలు అన్ని వరుసక్రమం లో రోడ్డు మీద నిలుపుదల చేస్తున్నారు ఇలా చేయటం వలన వచ్చి పోయే లారీల వలన ప్రజా అవసరాలకు ఇబ్బంది కనుక ఇక నుండైనా ఇసుక డంప్పింగ్ రోడ్డు పక్కన లేకుంట చూడాలి. పార్కింగ్ స్థలాలు ఇసుక కాంట్రాక్టర్లు కేటాయించాలి రోడ్డు మీద ఇసుక లారీలను లేకుండా చర్యలు తీసుకోవాలి, పార్కింగ్ విషయంలో జిల్లా ఎస్పీ ఆదేశాలను అమలు చేయాలి. ప్రజలకు ఇబ్బంది లేకుండ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గ్యానం వాసు, ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి, బి కృష్ణబాబు, దేవయ్య, ఎల్పీ ముత్యాలు, నాయకులు బి నరేష్, బి స్వామి, నర్సింగరావు, రవితేజ, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

